జీహెచ్ఎంసీ కార్యాలయాల్లో కొత్త బోర్డులు ఏర్పాటు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల కార్యాలయాల్లో కొత్త బోర్డులు ఏర్పా టు చేశారు. ఈనెల 13న ఆంధ్రజ్యోతిలో 'పేర్లు కూడా అప్‌డేట్ చేయరా?' శీర్షికతో కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. కొన్నేళ్లుగా దుమ్ము, ధూళి పట్టిన బోర్డులు దర్శనం ఇవ్వడం, ఎవరు ఎప్పుడు? ఎంత కాలం పనిచేశారో కూడా తెలియని పరిస్థితి ఉండేది. తాజాగా గతంలో పనిచేసిన, ప్రస్తుతం పనిచేస్తున్న అధికారుల జాబితాతో జంట సర్కిళ్ల కార్యాలయాల్లో అధికారులు బోర్డులు ఏర్పాటు చేశారు.



మూసాపేట్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కొత్త బోర్డు


దోబీఘాట్ అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ మేరకు మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావుతో కలిసి కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1 దోబీఘాట్‌లో జరుగుతున్న పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. అత్యాధునిక హంగులతో మోడ్రన్ దోబీఘాట్‌గా అభివృద్ధి చేస్తున్నామని, పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. అలాగే నాయీబ్రాహ్మణ సంఘం భవనం అభివృద్ధి, నాలా ప్రహరీ పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. డీఈఈ శంకర్, ఏఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోటా రూ.9, వంకాయ రూ.23, బెండకాయ రూ.35, పచ్చిమిర్చి రూ.35, బజ్జి మిర్చి రూ.35, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.35, క్యాబేజీ రూ.15, బీన్స్ రూ.40, క్యారెట్ రూ.35, గోబీ పువ్వు రూ.25, దొండకాయ రూ.50, చిక్కుడు రూ.40, గోరు చిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.35, క్యాప్సికం రూ.47, ఆలుగడ్డ రూ.25, కీర రూ.13, దోసకాయ రూ.21, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.16, కంద రూ.60, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.35, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.35, ముల్లంగి రూ.4-5, చిలగడదుంప రూ.28, గుమ్మడికాయ రూ.13, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.12-14, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ.100, వెల్లుల్లి రూ.340, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.35, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.55, పల్లికాయ రూ.55, లోబా రూ.18, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

వీధికుక్కల స్వైర విహారం

● పార్కులు, రహదారులపై గుంపులుగా తిష్ట
● చిన్నపిల్లలపై తరచూ దాడులు
● హడలెత్తిపోతున్న పాదచారులు, వాహనదారులు


చిన్నారి యశితపై దాడి చేస్తున్న కుక్క(ఫైల్)

హైదర్‌నగర్, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. కనిపించిన వారిని హడలెత్తించి, దాడి చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. పార్కులు, రహదారులపై గుంపులు గుంపులుగా తిష్టవేస్తున్న కుక్కలు పాదచారులు, వాహనదారులపై దాడి చేస్తున్నాయి. కుక్కలను పట్టుకుని వాటికి కుటుంబ నియంత్రణ సర్జరీలు, యాంటీరేబిస్ వ్యాక్సిన్లు వేయాల్సిందిగా జీహెచ్ఎంసీ అధికారులు సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తున్నప్పటికీ కిందిస్థాయిలో ఆ ఆదేశాలను పట్టించుకోకపోవడంతో కుక్కల దాడులు నిత్య కృత్యంగా మారాయని పలువురు ఆరోపిస్తున్నారు.


యశిత చేతికి అయిన గాయం (ఫైల్)

పలు కాలనీల్లో..

అల్విన్‌కాలనీ డివిజన్ ధరణినగర్‌కాలనీ నల్ల పోచమ్మ ఆయం రోడ్డులో, మహంకాళినగర్, ఎల్లమ్మ బండ ప్రధాన రహదారి, ఆల్విన్‌కాలనీ పైపులైన్ రోడ్డులో, హైదర్‌నగర్ శ్రీనివాస్‌నగర్ కాలనీ, శుభోదయం కాలనీ, భాగ్యనగర్ కాలనీలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. జీహెచ్ఎంసీ వెంటర్నరీ విభాగం మాత్రం ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డివిజన్లలోని పార్కుల్లో ఉదయం, సాయంత్రం నడకకు వెళ్లే వారిని, రాత్రి ఆలస్యంగా ఉద్యోగాల నుంచి ఇంటికి తిరిగి వచ్చే వారిని కుక్కలు కరుస్తున్నాయని వాటి నుంచి తప్పించుకునేందుకు పరుగులు తీసి కిందపడి గాయాలైన సంఘటనలూ అనేకం ఉన్నాయి.

వారం రోజుల్లో రెండు ఘటనలు..

ఆల్విన్‌కాలనీ డివిజన్ మహంకాళీనగర్, ఎల్లమ్మబండ దత్తాత్రేయ కాలనీ తదితర ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. గత వారం ఓ యువకుడిని కుక్క కరవడంతో అతను ముందుగా ప్రాథమికవైద్య కేంద్రానికి అనంతరం ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్నారు. వారంలోపే నాలుగేళ్ల చిన్నారి యోగితపై వీధి కుక్క దాడి చేసి గాయపరిచింది. తల్లి సోదరుడుతో పాటు నడుచుకుంటూ వస్తున్న యోగితపై కుక్క వెనుక నుంచి దాడి చేసింది. వీధి కుక్కల బెడద రోజురోజుకు పెరిగిపోతుంది. కుక్కల బారిన పడి పలువురు ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. వారానికి కనీసం ఇద్దరు ముగ్గురు కుక్కగాటుతో స్థానికంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బస్తీ దవాఖానాలకు వస్తున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు.

చర్యలు తీసుకుంటున్నాం

గత రాత్రి అల్విన్‌కాలనీ డివిజన్‌లో జరిగిన సంఘటన మాదృష్టికి రాగానే మా సిబ్బంది ఆ కుక్కను పట్టుకున్నారు. సర్కిల్ పరిధిలో మా సిబ్బంది నిత్యం పర్యటిస్తూ కుక్కలను పట్టుకుని వాక్సినేషన్‌కు తరలిస్తున్నారు. అయితే, సిబ్బంది కొరత వల్ల కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. నిబంధనల మేరకు ఎక్కడ పట్టుకున్న కుక్కలను వ్యాక్సినేషన్ అనంతరం తిరిగి అక్కడే వదలాల్సి వస్తుంది.

- దీపాంకర్, వెటర్నిటీ ఆఫీసర్, కూకట్‌పల్లి

నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

ఏసీపీ శ్రీనివాసరావు


ఏసీపీ కె.శ్రీనివాసరావు

హైదర్‌నగర్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): డిసెంబరు 31న రాత్రి జరుపుకునే నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని కూకట్‌పల్లి ఏసీపీ కె.శ్రీనివాసరావు సూచించారు. సోమవారం ఆయన తన కార్యాయంలో 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. నూతన సంవత్సరం సందర్భంగా అమలు చేయనున్న నిబంధనలను వివరించారు. డిసెంబరు 31న రాత్రి 10గంటల నుంచే కూకట్‌పల్లి పరిసరాల్లో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసి వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. ద్విచక్రవాహనాలపై ట్రిపుల్ రైడింగ్, డ్రంకెన్ డ్రైవ్‌లను ఏ మాత్రం ఉపేక్షించేదిలేదని తెలిపారు. వాహనాలలో లౌడ్ స్పీకర్లు, డీజేలకు అనుమతి లేదని, కూడళ్ల వద్ద గుంపులుగా చేరి నృత్యాలు కేరింతలతో నివాసితులకు ఇబ్బంది కలిగించవద్దని సూచించారు. వేడుకల సందర్భంగా ఎటువంటి ఫిర్యాదు వచ్చినా కేసు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. మద్యం దుకాణాల వద్ద కూడా ప్రత్యేక నిఘా ఉంటుందని, సాధ్యమైనంత వరకు ఎవరి ఇళ్లలో వారు నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటే బాగుంటుందని సూచించారు. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, బాచుపల్లి పోలీస్‌స్టేషన్ల పరిధిలో అనుమతులు లేకుండా బహిరంగ ప్రదేశాలు, పార్కులు, ఖాళీ స్థలాల్లో వేడుకలు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

విద్యార్థులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు



విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్న డా.దీప్తి

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మూసాపేట్‌లోని పంచశీల స్కూల్లో సోమవారం రీ లైఫ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. జ్వరం, జలుబు, దగ్గు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని వైద్యులు సూచించారు. ఆరో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు డాక్టర్లు దీప్తి, రాజీవ్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్, ఆసుపత్రి సిబ్బంది రమేష్ చంద్ర, శ్రీకాంత్, మౌనిక, రమ్య, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జడ్సీ, ఇతర అధికారులు

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 16 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు హాజరయ్యారు. సంబంధిత డీసీలకు పంపించడంతో పాటు తక్షణమే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజావాణి అధికారులకు జడ్సీ దిశానిర్దేశం చేశారు.

ఉగాదిని నూతన సంవత్సరంగా జరుపుకోవాలి


ప్లకార్డులతో నినాదాలు చేస్తున్న నార్లపురం శ్రీనివాస్ తదితరులు

అల్లాపూర్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆంగ్ల సంవత్సరాది మన సంస్కృతి కాదని, ఉగాదిని నూతన సంవత్సరంగా జరుపుకోవాలంటూ అల్లాపూర్ డివిజన్ గాయత్రినగర్‌లో ర్యాలీ నిర్వహించారు. బీజేపీ నేత నార్లపురం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం గాయత్రినగర్ గాంధీ విగ్రహం కూడలి నుంచి బీజేపీ నేతలు, కార్యకర్తలు ప్లకార్డులతో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా కార్యదర్శి సుదర్శన్ ముదిరాజ్, మోతీనగర్ మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి, ఆంజనేయులు, దామోదర్ నేత, నాగరాజ్ గౌడ్, కృష్ణ కుమార్ గుప్త, జిత్తూబాయి పాల్గొన్నారు.


చీపురుపట్టిన ఇన్‌చార్జి వీసీ బాలకృష్ణారెడ్డి

జేఎన్‌టీయూలో 'క్లీన్ క్యాంపస్ డ్రైవ్' ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): నేను పనిచేస్తా మీరు చేయండి అంటూ జేఎన్‌టీయూ ఇన్‌చార్జి వీసీ బాలకృష్ణారెడ్డి చీపురు పట్టి అందరికీ ఆదర్శంగా నిలిచారు. కూకట్‌పల్లి జేఎన్‌టీయూలో క్లీన్ క్యాంపస్ డ్రైవ్ కార్యక్రమాన్ని సోమవారం రెక్టార్ డా. కె.విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె.వెంకటేశ్వరరావు, చీఫ్ ఇంజనీర్ డా.వెంకటేశ్వరరెడ్డి, కాలేజ్ ప్రిన్సిపాల్ డా. జీవీ నరసింహారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. చెత్తాచెదారం తొలగిస్తూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ అంతా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు. పరిశుభ్రత, పచ్చదనం, ఆరోగ్యకరమైన వాతావరణ కల్పించడమే తన లక్ష్యమని ఆయన అన్నారు. ప్రతి నెలా రెండుసార్లు రెండు గంటల పాటు క్యాంపస్ శుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.ఎస్.శోభారాణి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డా.ఎం.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో జవాబుదారీతనం ఉండాలి

● రాచకొండ సీపీ సుధీర్‌బాబు
● ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లకు బాడీవోర్న్ కెమెరాలు అందజేత


సమావేశంలో మాట్లాడుతున్న సీపీ సుధీర్‌బాబు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): పోలీసులు విధి నిర్వహణలో పారదర్శకంగా, జవాబుదారీతనంగా వ్యవహరించాలని రాచకొండ సీపీ సుధీర్ బాబు ట్రాఫిక్ సిబ్బందిని ఆదేశించారు. డ్యూటీలో ఉన్నప్పుడు ప్రజలతో వారు ప్రవర్తించే విధానం గౌరవప్రదంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అందుకు అనుగుణంగా వారు మాట్లాడే ప్రతి విషయం రికార్డు అయ్యే విధంగా సిబ్బందికి బాడీవోర్న్ కెమెరాలను అందజేశారు. నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనరేట్‌లో జరిగిన ట్రాఫిక్ మీటింగ్‌లో ట్రాఫిక్ అధికారులకు కెమెరాలు అందజేశారు. ప్రస్తుతం 50 కెమెరాలు అందజేసిన సీపీ.. ట్రాఫిక్ విధులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. సిబ్బంది యూనిఫామ్‌కు అమర్చే కెమెరాల వల్ల జవాబుదారీతనం, పారదర్శకతతో పాటు మాట్లాడే ప్రతి విషయం రికార్డు అవుతుందన్నారు. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించినా, పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తించినా ఆధారాలతో సహా రికార్డు చేస్తుందన్నారు. అంతేకాకుండా ఎవరైనా అధికారులు ప్రజలతో దురుసుగా ప్రవర్తించినా, ఎన్‌ఫోర్స్‌మెంట్ చేస్తున్న క్రమంలో ఏదైనా ఇబ్బందులు పెట్టినా, అధికారులు అక్రమాలకు పాల్పడినా వెంటనే తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ డీసీపీలు శ్రీనివాసరావు, మల్లారెడ్డి, ఎస్‌వోటీ డీసీపీలు మురళీధర్, రమణారెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

ఏఎంసీ సుధీర్‌కు నివాళి

చందానగర్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): చందానగర్ సర్కిల్ కార్యాలయంలో కొన్ని రోజుల క్రితం ఏఎంసీగా విధులు నిర్వహించిన సుధీర్ బదిలీపై ఖైరతాబాద్ కార్యాలయానికి వెళ్లగా ఆయన అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో చందానగర్ సర్కిల్ కార్యాలయంలో డీసీ మోహన్‌రెడ్డి, ఈఈ రాజు, ఏసీపీ నాగిరెడ్డి, ఎంహెచ్ఓ రవితో పాటు పలువురు సిబ్బంది సుధీర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

ట్రేడ్ లైసెన్స్‌లను రెన్యూవల్ చేసుకోవాలి

జీహెచ్ఎంసీ నుంచి వ్యాపారులు డిసెంబరు 31లోపు ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేసుకోవాలని, కొత్తవారు దరఖాస్తు చేసుకుని లైసెన్స్‌లు పొందాలని ఉప కమిషనర్ మోహన్‌రెడ్డి సూచించారు. జీహెచ్ఎంసీ వెబ్ సైట్ ద్వారా ఫీజు చెల్లించి లైసెన్స్ పొందవచ్చన్నారు.

జీఆర్‌పీల పరిధిలో 2,623 కేసులు నమోదు

● రైళ్లలో నేరాలు జరిగితే 139కు డయల్ చేయండి ● రైల్వే ఎస్పీ చందనాదీప్తి


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ చందనాదీప్తి

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా గవర్నమెంట్ రైల్వే పోలీస్(జీఆర్‌పీ) స్టేషన్ల పరిధిలో మొత్తం 2,623 కేసులు నమోదయ్యాయని సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ చందనాదీప్తి తెలిపారు. సోమవారం సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సికింద్రాబాద్ రైల్వే డీఎస్పీలు జావెద్, శ్రీనివాస్, కృపాకర్, శ్రీనివాస్, జీఆర్‌పీ ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్, కాచిగూడ జీఆర్‌పీ సీఐ ఎల్లప్ప, నాంపల్లి జీఆర్‌పీ సీఐ ప్రవీణ్ కుమార్, సికింద్రాబాద్ లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, రైల్వే క్రైమ్ రికార్డు ఇన్‌స్పెక్టర్ ఖాదర్ హుస్సైన్‌తో కలిసి రైల్వే ఎస్పీ చందనాదీప్తి 2024 ఏడాదిలో రైల్వే స్టేషన్లు, రైళ్లలో జరిగిన వివిధ రకాల నేరాలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ ఏడాదిలో రైళ్లలో ప్రయాణికులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను సీఈఐఆర్ ద్వారా గుర్తించి వందల సెల్‌ఫోన్లను బాధిత ప్రయాణికులకు తిరిగి అందజేశామని తెలిపారు. రైల్వే ట్రాక్ వద్ద జరిగిన ప్రమాదంలో 1,468 గుర్తుతెలియని వ్యక్తులు చనిపోగా వీటిలో 1,223 మంది ఆచూకీని గుర్తించారు. 245 మంది గుర్తుతెలియని వ్యక్తులుగా మిగిలిపోయారని తెలిపారు. నగర శివారులో పారిశ్రామిక కంపెనీలో పనిచేయించేందుకు ఇతర రాష్ట్రాల నుంచి రైళ్లలో సికింద్రాబాద్‌కు తరలిస్తున్న బాలకార్మికులను 84 మందిని జీఆర్‌పీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారని ఎస్పీ తెలిపారు. రైళ్లలో నేరాలను నియంత్రించేందుకు పకడ్బందీ చర్యలు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైళ్లలో ఏవైనా నేరాలు జరిగితే వెంటనే 139 నంబరుకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు.

2024లో నమోదైన కొన్ని కేసులు..

పరిష్కారమైనవి

- మర్డర్ ఫర్ గెయిన్ కేసులు మూడు నమోదు కాగా 3 కేసులను ఛేదించి ముగ్గురిని అరెస్టు చేశారు.
- రెండు హత్య కేసులు నమోదు కాగా ఒక హత్య కేసు ఛేదించి ఒకరిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.
- రైళ్లలో రాబరీ కేసులు 16 నమోదు కాగా 14 కేసులను ఛేదించారు. 16 మందిని అరెస్టు చేశారు.
- డ్రగ్స్ కేసు ఒకటి నమెదు కాగా ఛేదించి నలుగురు నిందితులను అరెస్టు చేశారు.
- మాదక ద్రవ్యాలకు సంబంధించి 56 కేసులు నమోదు కాగా 38 కేసులు ఛేదించారు. 53 మంది నిందితులను అరెస్టు చేశారు.
- రైళ్లలో మద్యం సరఫరాకు సంబంధించి 26 కేసులు నమోదు కాగా 3 కేసులకు సంబంధించి ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు.
- హత్యాయత్నం కేసులు మూడు నమోదు కాగా 2 కేసులు ఛేదించారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు.
- అత్యాచారం కేసులు రెండు నమోదు కాగా ఒక కేసును ఛేదించారు. ఒకరిని అరెస్టు చేశారు.
- కిడ్నాప్ కేసులు 7 నమోదు కాగా రెండు కేసుల్లో ముగ్గురు కిడ్నాపర్లను అరెస్టు చేశారు.
- రైళ్లలో తోటి ప్రయాణికులను చీటింగ్ చేసిన కేసులు 9 నమోదు కాగా 5 కేసుల్లో ఆరుగురిని అరెస్టు చేశారు.
- రైళ్లలో చిన్న చిన్న దొంగతనాలు పాల్పడిన 903 కేసులు నమోదు కాగా 142 కేసుల్లో 121 మంది నిందితులను అరెస్టు చేశారు.
- రైళ్లలో ప్రయాణ సమయంలో ప్రయాణికులపై దాడి చేసిన 13 మంది వ్యక్తులపై కేసులు నమోదు కాగా ఐదుగురిని అరెస్టు చేశారు.
- రైళ్లలో ప్రయాణం చేస్తున్న మహిళలపై లైంగిక వేధింపుల కేసులు ఆరు నమోదు కాగా ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు.
- తెలంగాణ వ్యాప్తంగా జీఆర్‌పీ పోలీస్‌స్టేషన్ పరిధిలో 41 మంది ప్రయాణికులు అదృశ్యం కాగా 30 కేసులను ఛేదించారు.
- రైళ్లలో నేరాలకు పాల్పడుతున్న మైనర్‌ని అరెస్టు చేసి, జువెనైల్ హోంకు తరలించారు.

ఈవెంట్స్.. నగరం ఇమేజ్ పెంచేలా ఉండాలి

- డ్యామేజ్ చేస్తే సహించం
- నిర్వాహకులకు మాదాపూర్ డీసీపీ హెచ్చరిక


వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ మాదాపూర్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): న్యూ ఇయర్ వేడుకలు నగరం ఇమేజ్‌ను పెంచేలా ఉండాలని, అందుకు తగ్గట్టుగానే హుందాగా ఏర్పాట్లు చేసుకోవాలని ఈవెంట్స్ నిర్వాహకులకు మాదాపూర్ డీసీపీ వినీత్ సూచించారు. పబ్‌లు, క్లబ్‌లు, బార్ అండ్ రెస్టారెంట్లు, ఇతర నిర్వాహకులు ఎవరైనా నగరం ఇమేజ్ డ్యామేజ్ చేసేలా ప్రవర్తించినా, గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలను వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు బందోబస్తు విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఇన్‌స్పెక్టర్‌లకు డీసీపీ సూచించారు. ఈ మేరకు గచ్చిబౌలి డీసీపీ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

మఫ్టీలో షీ టీమ్స్

కొత్త సంవత్సర వేడుకలకు కుటుంబంతో సహా వెళ్లే వారికి ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదని డీసీపీ వినీత్ హెచ్చరించారు. మహిళలు, చిన్నారుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, లైంగికంగా వేధించినా పోకిరీలు, ఆకతాయిల ఆటకట్టించడానికి షీటీమ్స్ పోలీసులను మఫ్టీలో రంగంలోకి దింపామన్నారు. మైనర్‌లకు లిక్కర్ సరఫరా చేయడం, గుట్టుగా మాదక ద్రవ్యాలను అనుమతించడం, తాగిన మత్తులో ఉన్న కస్టమర్స్ డ్రైవింగ్ చేయకుండా ప్రత్యామ్నాయ డ్రైవర్లను ఏర్పాటు చేయడం ఇలా అనేక విషయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

ఎస్‌వోటీ డీసీపీ సమీక్ష

ఈవెంట్స్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, మాదక ద్రవ్యాలు వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మాదాపూర్ ఎస్‌వోటీ డీసీపీ శోభన్‌కుమార్ నిర్వాహకులను హెచ్చరించారు. అడిషనల్ డీసీపీ శ్రీనివాస్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ సంజయ్‌కుమార్, ఎస్సైలు బాలరాజు, శ్రీనివాస్‌తో కలిసి ఈవెంట్ నిర్వాహకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

పాత సంవత్సరానికి ముగింపు పలుకుతూ.. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకడం అందులో భాగంగా ఎంజాయ్ చేయడంలో తప్పులేదు. కానీ ఇదే అదనుగా భావించి మాదక ద్రవ్యాలు తీసుకుంటే భవిష్యత్తు నాశనం అవుతుందని గుర్తుంచుకోవాలని యూత్‌ను హెచ్చరించారు. ఒక్కసారి డ్రగ్స్ కేసులో దొరికితే జీవితాంతం బాధపడాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.


నిరసన ర్యాలీలో మాట్లాడుతున్న లక్ష్మణ్

అమిత్‌షా బహిరంగ క్షమాపణ చెప్పాలి

షాపూర్‌నగర్, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్‌ను అవమానించిన అమిత్‌షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని, దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని సీపీఐ, సీపీఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీల ఆధ్వర్యంలో సోమవారం షాపూర్‌నగర్‌లో నిరసన ర్యాలీ నిర్వహించారు. మతోన్మాదుల నుంచి దేశాన్ని రక్షించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పీ.సత్యం, సీపీఐ మండల కార్యదర్శి ఉమామహేష్, కీలుకానీ లక్ష్మణ్‌లు డిమాండ్ చేశారు. నిరసన ర్యాలీ షాపూర్‌నగర్ రైతుబజార్ నుంచి గాజుల రామారం చౌరస్తా వరకు నిర్వహించారు. కార్యక్రమంలో అమిత్‌షా ఖబడ్దార్ భారత రాజ్యాంగాన్ని కాపాడుకొందాం, మతోన్మాదం నశించాలి అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు రావుల స్వాతి, దేవదానం, కరుణాకర్, శ్రీను, తిమ్మప్ప, భాష, సీపీఐ మండల నాయకులు నరసింహరెడ్డి, రాము, చంద్రకాంత్, కనకయ్య, గుర్రప్ప, సుంకిరెడ్డి, శేఖర్‌లు పాల్గొన్నారు.

నిజాంపేట్‌లో

కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తక్షణమే రాజీనామా చేయాలని సీపీఎం బాచుపల్లి మండల నాయకులు డిమాండ్ చేశారు. దీనిని పురస్కరించుకొని సోమవారం ప్రగతినగర్ మెయిన్ రోడ్డు కమాన్ వద్ద సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసనను చేపట్టారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి వెంకట్రామయ్య, మండల నాయులు చంద్రశేఖర్, బాల వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ అమిత్‌షా చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ నిరసనలో సీపీఎం పార్టీ కార్యకర్తలు జమీల్, సుధాకర్, మహేశ్వర్, చారి, సల్వార్, బాబా, పద్మ, నర్సింహ ఉన్నారు.

యువకుడి అదృశ్యం


జాఫర్ హుస్సేన్

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): భోజనానికి వెళ్లిన యువకుడు తిరిగి రాలేదు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం బెంగుళూర్ నుంచి జాఫర్‌హుస్సేన్(28) బతుకు దెరువు కోసం ఇద్దరితో కలిసి దేవరాంజల్ గ్రామంలోని స్టోరేజ్ సిస్టమ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో పని చేయడానికి వచ్చాడు. ఈ నెల 26న భోజనం చేసి రమ్మని షేక్ నవీర్ జాఫర్ హుస్సేన్‌ను పంపించారు. భోజనానికి వెళ్లిన యువకుడు తిరిగి రాలేదు. దీంతో చుట్టుపక్కల, తెలిసిన వారి వద్ద వెతికినా ప్రయోజనం లేదు. దీంతో షేక్ నవీర్ సోమవారం పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నిహార్ డబుల్ ధమాకా

హైదరాబాద్(ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఆలిండియావర్సిటీ జాతీయ స్విమ్మింగ్ పోటీల్లో హైదరాబాద్ స్విమ్మర్ బి.సాయి నిహార్ రెండు రజత పతకాలు కొల్లగొట్టాడు. చెన్నైలోని ఎస్ఆర్ఎం వర్సిటీలో జరిగిన పోటీల్లో 200 మీటర్ల మెడ్లేలో సాయి 2 నిమిషాల 11.16 సెకన్లలో రేసును పూర్తిచేసి ద్వితీయ స్థానంలో నిలిచాడు. 200 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో సాయి 2 ని. 12 సె., రేసును ముగించి రెండో స్థానం సాధించాడు. వారం కిందట జరిగిన సౌత్ వెస్ట్ జోన్ యూనివర్సిటీ పోటీల్లో సాయి రెండు రజత, ఒక కాంస్య పతకాన్ని సాధించడం విశేషం.

ఆ రెండు కిలోమీటర్లు అంధకారం

- దోపిడీలు, దొంగతనాలకు ఆస్కారం
- విద్యుత్ స్తంభాలు వేశారు.. వీధి దీపాలు మరిచారు
- రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న ప్రజలు


లైట్లు బిగించకుండా వదిలేసిన విద్యుత్ స్తంభాలు

రాయదుర్గం, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) పక్క నుంచి టీఎన్‌జీఓస్ కాలనీకి రోడ్డును నిర్మించి రెండేళ్లు పైగా అయింది. రోడ్డు మధ్యలో, ఇరువైపులా పచ్చదనంతో తీర్చిదిద్దడంతో పాటు ఆధునిక వీధి దీపాల వ్యవస్థను ఏర్పాటు చేశారు. కానీ దీపాలు ఏర్పాటు చేయకపోవడంతో ఈ రోడ్డులో రాత్రిపూట రాకపోకలు సాగించాలంటే ప్రజలు జంకుతున్నారు.

టీఎన్‌జీఓస్ కాలనీ నుంచి..

టీఎన్‌జీఓస్ కాలనీ అలైబలై చౌరస్తా నుంచి ఐఎస్‌బీ మీదుగా విప్రో కూడలి, ట్రిపుల్‌ఐటీ రోడ్డుకు అనుసంధానిస్తూ 60 అడుగుల వెడల్పు రోడ్డు నిర్మించారు. గచ్చిబౌలి వైపు నుంచి వచ్చేవారు అటు విప్రో కూడలి, క్యూసిటీ వైపునకు రాకుండా ఐఎస్‌బీ పక్క నుంచే టీఎన్‌జీఓస్ కాలనీకి నేరుగా వెళ్లేలా ఈ దారి అందుబాటులోకి తెచ్చారు. సుమారు రెండు కిలోమీటర్లు ఉండే ఆ దారిలో ఒక వైపు ఐఎస్‌బీ, మరోవైపు గచ్చిబౌలి క్రీడా ప్రాంగణం ఉంటుంది. రోడ్డు నిర్మాణ సమయంలోనే సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. స్తంభాలు, వాటికి విద్యుత్ దీపాల ఏర్పాటుకు కొక్కేలు బిగించి వదిలేశారు.

దారికి రెండువైపులా నిర్జన ప్రదేశం ఉంటుంది. టీఎన్‌జీఓస్ కాలనీలో పదుల సంఖ్యలో వసతి గృహాలు ఉన్నాయి. మాదాపూర్, రాయదుర్గం, గచ్చిబౌలి ఐటీ కారిడార్లలో పని చేసే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఈ దారిగుండానే రాకపోకలు సాగిస్తుంటారు. కీలక దారిలో వీధి దీపాలు ఏర్పాటు చేయక పోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చీకట్లో దొంగతనాలకు, దోపిడీలకు ఆస్కారం ఉంటుందని భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే


గచ్చిబౌలి డివిజన్ నేతాజీనగర్‌లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేస్తున్న సిబ్బంది

గచ్చిబౌలి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతుంది. సర్వేకు అధికారులు ఇచ్చిన గడువు నెలాఖరుతో ముగుస్తుంది. కానీ పూర్తిస్థాయి సర్వేకు మరో నెల రోజులు పట్టవచ్చని సర్వే సిబ్బంది అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా సిబ్బంది దరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి వివరాలను ఆన్‌లైన్‌లోనే నమోదు చేయాల్సి ఉంటుంది. అయితే సర్వేకు కొన్ని సాంకేతిక ఇబ్బందుల కారణంగా సిబ్బంది ప్రతిరోజు నాలుగైదు దరఖాస్తులు మాత్రమే చేస్తున్నారని సమాచారం.

శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో మొత్తం దరఖాస్తులు డివిజన్ల వారీగా శేరిలింగంపల్లి డివిజన్‌లో 9,954, గచ్చిబౌలి డివిజన్‌లో 6526, కొండాపూర్ డివిజన్‌లో 9400 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. అందులో శేరిలింగంపల్లి డివిజన్‌లో 15 రోజుల్లో అధికారులు 2157 దరఖాస్తుల వివరాలు సేకరించారు. మరో 7797 దరఖాస్తులు సర్వేచేయాల్సి ఉంది. గచ్చిబౌలి డివిజన్‌లో ఇప్పటి వరకు 2251 దరఖాస్తుల పరిశీలన చేయగా 5375దరఖాస్తులను సర్వే చేయాల్సి ఉంది. కొండాపూర్ డివిజన్‌లో 2310 దరఖాస్తులను సర్వే నిర్వహించగా ఇంకా 7090 దరఖాస్తుల సర్వేచేయాల్సి ఉంది. ఈ మొత్తం దరఖాస్తుల సర్వే పూర్తికావాలంటే మరో నెల రోజులు పట్టవచ్చని అధికారులు తెలిపారు. కాగా శేరిలింగంపల్లిలో 13మంది, గచ్చిబౌలి 9 మంది, కొండాపూర్ 13మంది ప్రభుత్వ ఉద్యోగులు, జీహెచ్ఎంసీ అధికారులే ఈ సర్వే చేయడం జరుగుతుంది.

ఒక్కో సిబ్బందికి 700-800 దరఖాస్తులు

ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో భాగంగా దరఖాస్తుదారుల వివరాలు పూర్తిస్థాయిలో సర్వే ప్రక్రియను ప్రభుత్వ సిబ్బందితో మాత్రమే చేయించాలని ఆదేశాలు ఉన్నాయి. దరఖాస్తుదారుల సర్వే వివరాలు యాప్‌లో నమోదు చేయాల్సివుంది. సర్వే ప్రక్రియలో భాగంగా అధికారులు, సిబ్బంది ఒక్కొక్కరికి సుమారు 700-800 దరఖాస్తుదారుల వివరాలు తెలుసుకోవాల్సి ఉంటుంది.

- సర్వే సిబ్బంది దరఖాస్తుదారుడి ఇంటికి వెళ్లినప్పుడు అక్కడ ఓసారి నెట్‌రాకపోవడం, వచ్చినా సర్వర్ పనిచేయకపోవడం వంటి సమస్యలు వస్తున్నాయని తెలిపారు. పూర్తిస్థాయి సర్వే కావాలంటే మరో నెలరోజుల సమయం పట్టవచ్చని అధికారుల అంచనా వేస్తున్నారు. డిప్యూటీ కమిషనర్ ముకుంద్‌రెడ్డి సర్వే ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. గడువులోగా సర్వేను పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.

స్వచ్ఛ కార్మికుల నిరసన


చందానగర్ సర్కిల్ కార్యాలయం ముందు నిరసన చేస్తున్న స్వచ్ఛ కార్మికులు

చందానగర్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): చందానగర్ స్వచ్ఛ ఆటో కార్మికులు సోమవారం చందానగర్‌లో నిరసన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలంటూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. తాము చేస్తున్న పనులకు ఆంక్షలు విధించడంతో తమ బతుకులు బజారున పడతాయని వారన్నారు. అనంతరం చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ మోహన్‌రెడ్డితో వారు చర్చలు జరిపారు. స్వచ్ఛ కార్మికులు కాలనీల్లో తడిపొడిగా చెత్తను వేరు చేయడానికి అవకాశం లేదని, డంపింగ్ కేంద్రం వద్ద వేరు చేయడానికి అవకాశం ఇవ్వాలని, లేకపోతే తాము విధులు బహిష్కరిస్తామని వారు పేర్కొన్నారు. ఉపకమిషనర్ మాట్లాడుతూ డంపింగ్ కేంద్రం వద్ద వేరు చేస్తే పరిసర కాలనీవాసులకు దుర్వాసనతో పాటు ఇతర సమస్యలు వస్తున్నాయని, నగరంలో ఎక్కడా కూడా డంపింగ్ కేంద్రం వద్ద తడిపొడి వేరుగా చేయడం లేదని, కాలనీలో మాత్రమే చెత్త సేకరించే సమయంలో తడి, పొడి చెత్తను వేరుగా సేకరించాలన్నారు. స్వచ్ఛ కార్మికులకు తాము అన్ని సహకారాలు అందిస్తామని, ప్రభుత్వ ఆదేశాలతోనే డంపింగ్ కేంద్రం వద్ద తడిపొడి వేరు చేయకూడదని సూచించామని తెలిపారు. ఈకార్యక్రమంలో అధికారులు ఏసీపీ నాగిరెడ్డి, ఎంహెచ్‌ఓ డాక్టర్ రవి, శానిటేషన్ సూపర్‌వైజర్లు శ్రీనివాస్, స్వచ్ఛ ఆటో యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్


ఎమ్మెల్యే గాంధీతో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్


కొండా విజయ్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ ఈనాడు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు జరిగిన ఎన్నికలో ఎలక్షన్ కమిటీ మెంబర్లు టీఎన్‌కే చౌదరి, అచ్చిరెడ్డి, సురేష్‌కుమార్, నాగభూషణం, ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన అసోసియేషన్ సోమవారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన అసోసియేషన్‌కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అందరు కలిసికట్టుగా కాలనీ అభివృద్ధి కృషిచేయాలని, స్థానికంగా ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు టీఎన్‌కే చౌదరి, అడ్వయిజర్ రాధాకృష్ణ, ఉపాధ్యక్షుడు భుజంగరావు, జనరల్ సెక్రటరీ వెంకటేశ్వరరావు, ట్రెజరర్ ఉమాశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

- తెలంగాణ ఒలింప్ సంఘం సంయుక్త కార్యదర్శిగా నియామకమైన కొండా విజయ్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయ్‌ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. క్రీడల అభివృద్ధితో పాటు క్రీడాకారుల సంక్షేమం కోసం కృషిచేస్తున్న విజయ్ భవిష్యత్‌లో మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): భవానిపురం విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 10నుంచి 1గంట వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. భవానిపురం, రెడ్డికాలనీ, వీకర్‌సెక్షన్‌కాలనీ, శంకర్‌నగర్, ఫ్రెండ్స్‌కాలనీ, శిల్పాఎన్‌క్లేవ్, అర్జున్‌రెడ్డికాలనీ, వెస్ట్‌మెట్రో అపార్ట్‌మెంట్స్, విద్యానగర్, సురక్షాఎన్‌క్లేవ్, రాజేందరెడ్డి ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

విద్యార్థులకు త్వరలో హాల్‌టికెట్లు

గచ్చిబౌలి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షలు మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరుగుతాయని మండల విద్యాధికారి వెంకటయ్య తెలిపారు. ఈ పరీక్షలకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు 5,589మంది హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. వీటి నిర్వహణకు మండలంలోని వివిధ ప్రాంతాల్లో 26 ప్రభుత్వ పాఠశాలలో కేంద్రాలను ఏర్పాటు చేశామని, ప్రతి రోజు ఉదయం 9.30నుంచి 12.30గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. త్వరలో విద్యార్థులకు హాల్ టిక్కెట్లు జారీ చేస్తామని ఎంఈవో పేర్కొన్నారు.


విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న రవికుమార్ యాదవ్

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

గచ్చిబౌలి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులు, గురువులు చూపిన మార్గంలో నడిచి బాగా చదువుకున్న వారు ఉన్నతస్థాయికి చేరుకుంటారని సందయ్య మెమోరియల్ ట్రస్టు కార్యదర్శి, శేరిలింగంపల్లి బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ అన్నారు. మసీద్‌బండలోని ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి విద్యార్థులకు సోమవారం సందయ్య మెమోరియల్ ట్రస్టు, ఆర్‌కేవై ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్టు ఆధ్వర్యంలో 20ఏళ్ల నుంచి ప్రతి సంవత్సరం దుస్తులు, నోటు పుస్తకాలు, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లేశ్, రమేష్, శ్రీనివాస్, ఆకుల లక్ష్మణ్, రాజేష్, రవికాంత్, పద్మ, విజయలక్ష్మి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జడ్‌సీకి వినతి పత్రం అందజేస్తున్న టెలికాంనగర్ వాసులు

పార్కును అభివృద్ధి చేయాలని జడ్‌సీకి వినతి

రాయదుర్గం, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి టెలికాంనగర్‌లోని పార్కును అభివృద్ధి చేయాలని స్థానికులు సోమవారం జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. పార్కులో పిచ్చిచెట్లు, వ్యర్థాలు పేరుకుపోయి అధ్వానంగా మారిందని, కొంతమంది ఇళ్లలోని మురుగు కూడా పార్కులోకి వదులుతున్నారని వినతిపత్రంలో వివరించారు. పార్కును శుభ్రం చేసి పచ్చదనం పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ సీనియర్ సిటిజన్స్, స్థానికులు ఉన్నారు.

భవన నిర్మాణ అనుమతుల సమస్యలపై వినతి


జీహెచ్ఎంసీ సీసీపీ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో భవన నిర్మాణ అనుమతుల సమస్యలపై మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ జీహెచ్ఎంసీ సీసీపీ శ్రీనివాస్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. మియాపూర్ డివిజన్‌లోని పలు కాలనీల్లో భవన నిర్మాణ అనుమతులలో జాప్యాన్ని తగ్గించి, త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. భవన నిర్మాణ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని సీసీపీ హామీ ఇచ్చారని కార్పొరేటర్ తెలిపారు.



ప్రజావాణిలో అధికారులకు వినతి పత్రాలు అందజేస్తున్న ప్రజలు

'ప్రజావాణి'కి ఫిర్యాదుల వెల్లువ

చందానగర్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): చందానగర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి దరఖాస్తులు వచ్చాయి. శానిటేషన్, టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ, ఇంజనీరింగ్ విభాగాలకు సంబంధించి ఐదు వినతిపత్రాలను ప్రజలు అధికారులకు అందజేశారు. దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకుంటామని డీసీ మోహన్‌రెడ్డి తెలిపారు. అలాగే సర్కిల్ పరిధిలో పాలిథిన్ కవర్ల వినియోగం రోజురోజుకు పెరుగుతున్నాయని, వారిపై చర్యలు తీసుకోవాలని మిద్దెల మల్లారెడ్డి వినతిపత్రం అందజేశారు. గౌతమినగర్‌లో శానిటేషన్ నిర్వహించాలని కసిరెడ్డిభాస్కరెడ్డి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఆయావిభాగాల అధికారులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లిలో...

గచ్చిబౌలి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను దశలవారీగా పరిష్కరిస్తామని ఉప కమిషనర్ ముకుంద్‌రెడ్డి తెలిపారు. సోమవారం ప్రజావాణికి 5 ఫిర్యాదులు రాగా వాటిలో మూడు పాపిరెడ్డికాలనీ, లింగంపల్లి, హుడా ట్రేడ్‌సెంటర్ నుంచి పారిశుధ్యం, మరో రెండు మసీద్‌బండ, శ్రీరాంనగర్, పత్రికానగర్ నుంచి ఫిర్యాదులు అంతర్గత రహదారులు మరమ్మతులు చేయాలని వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్, శానిటేషన్, రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

ఎంసీ సుధీర్‌కు నివాళులు

చందానగర్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): చందానగర్ సర్కిల్ కార్యాలయంలో కొన్ని రోజుల క్రితం ఎంసీగా విధులు నిర్వహించిన సుధీర్ బదిలీపై ఖైరతాబాద్ కార్యాలయానికి వెళ్లారు. అనారోగ్యం కారణంతో ఆయన మృతిచెందారు. దీంతో చందానగర్ సర్కిల్ కార్యాలయంలో డీసీ మోహన్‌రెడ్డి, ఈఈ రాజు, ఏసీపీ నాగిరెడ్డి, ఎంహెచ్‌ఓ రవితో పాటు పలువురు అధికారులు, సిబ్బంది సుధీర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేసుకోవాలి

చందానగర్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ నుంచి వ్యాపారులు డిసెంబరు 31లోపు ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేసుకోవాలని, కొత్తవారు దరఖాస్తు చేసుకుని లైసెన్స్‌లు పొందాలని ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి తెలిపారు. జీహెచ్ఎంసీ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ ద్వారా ఫీజు చెల్లించి లైసెన్స్ పొందవచ్చన్నారు. లైసెన్స్ లేకుండా వ్యాపారాలు, రెన్యూవల్ చేసుకోని వ్యాపారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

జీఆర్‌పీల పరిధిలో 2,623 కేసులు నమోదు

- రైళ్లలో నేరాలు జరిగితే 139కు డయల్ చేయండి
- రైల్వే ఎస్పీ చందనదీప్తి


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ చందనాదీప్తి

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా గవర్నమెంట్ రైల్వే పోలీస్(జీఆర్‌పీ) స్టేషన్ల పరిధిలో మొత్తం 2,623 కేసులు నమోదయ్యాయని సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ చందనాదీప్తి తెలిపారు. సోమవారం సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సికింద్రాబాద్ రైల్వే డీఎస్పీలు జావెద్, శ్రీనివాస్, కృపాకర్, శ్రీనివాస్, జీఆర్‌పీ ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్, కాచిగూడ జీఆర్‌పీ సీఐ ఎల్లప్ప, నాంపల్లి జీఆర్‌పీ సీఐ ప్రవీణ్ కుమార్, సికింద్రాబాద్ లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, రైల్వే క్రైమ్ రికార్డు ఇన్‌స్పెక్టర్ ఖాదర్ హుస్సేన్‌తో కలిసి రైల్వే ఎస్పీ చందనాదీప్తి 2024 ఏడాదిలో రైల్వే స్టేషన్లు, రైళ్లలో జరిగిన వివిధ రకాల నేరాలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ ఏడాదిలో రైళ్లలో ప్రయాణికులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను సీఈఐఆర్ ద్వారా గుర్తించి వందల సెల్‌ఫోన్లను బాధిత ప్రయాణికులకు తిరిగి అందజేశామని తెలిపారు. రైల్వే ట్రాక్ వద్ద జరిగిన ప్రమాదంలో 1,468 గుర్తుతెలియని వ్యక్తులు చనిపోగా వీటిలో 1,223 మంది ఆచూకీని గుర్తించారు. 245 మంది గుర్తుతెలియని వ్యక్తులుగా మిగిలిపోయారని తెలిపారు. నగర శివారులో పారిశ్రామిక కంపెనీలో పనిచేయించేందుకు ఇతర రాష్ట్రాల నుంచి రైళ్లలో సికింద్రాబాద్‌కు తరలిస్తున్న బాలకార్మికులను 84 మందిని జీఆర్‌పీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారని ఎస్పీ తెలిపారు. రైళ్లలో నేరాలను నియంత్రించేందుకు పకడ్బందీ చర్యలు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైళ్లలో ఏవైనా నేరాలు జరిగితే వెంటనే 139 నంబరుకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు.

2024లో నమోదైన కొన్ని కేసులు.. పరిష్కారమైనవి

- మర్డర్ ఫర్‌గెయిన్ కేసులు మూడు నమోదు కాగా 3 కేసులను ఛేదించి ముగ్గురిని అరెస్టు చేశారు.
- రెండు హత్య కేసులు నమోదు కాగా ఒక హత్య కేసు ఛేదించి ఒకరిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.
- రైళ్లలో రాబరీ కేసులు 16 నమోదు కాగా 14 కేసులను ఛేదించారు. 16 మందిని అరెస్టు చేశారు.
- డ్రగ్స్ కేసు ఒకటి నమెదు కాగా ఛేదించి నలుగురు నిందితులను అరెస్టు చేశారు.
- మాదక ద్రవ్యాలకు సంబంధించి 56 కేసులు నమోదు కాగా 38 కేసులు ఛేదించారు. 53 మంది నిందితులను అరెస్టు చేశారు.
- రైళ్లలో మద్యం సరఫరాకు సంబంధించి 26 కేసులు నమోదు కాగా 3 కేసులకు సంబంధించి ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు.
- హత్యాయత్నం కేసులు మూడు నమోదు కాగా 2 కేసులు ఛేదించారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు.
- అత్యాచారం కేసులు రెండు నమోదు కాగా ఒక కేసును ఛేదించారు. ఒకరిని అరెస్టు చేశారు.
- కిడ్నాప్ కేసులు 7 నమోదు కాగా రెండు కేసుల్లో ముగ్గురు కిడ్నాపర్లను అరెస్టు చేశారు.
- రైళ్లలో తోటి ప్రయాణికులను చీటింగ్ చేసిన కేసులు 9 నమోదు కాగా 5 కేసుల్లో ఆరుగురిని అరెస్టు చేశారు.
- రైళ్లలో చిన్న చిన్న దొంగతనాలు పాల్పడిన 903 కేసులు నమోదు కాగా 142 కేసుల్లో 121 మంది నిందితులను అరెస్టు చేశారు.
- రైళ్లలో ప్రయాణ సమయంలో ప్రయాణికులపై దాడి చేసిన 13 మంది వ్యక్తులపై కేసులు నమోదు కాగా ఐదుగురిని అరెస్టు చేశారు.
- రైళ్లలో ప్రయాణం చేస్తున్న మహిళలపై లైంగిక వేధింపుల కేసులు ఆరు నమోదు కాగా ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు.
- తెలంగాణ వ్యాప్తంగా జీఆర్‌పీ పోలీస్‌స్టేషన్ పరిధిలో 41 మంది ప్రయాణికులు అదృశ్యం కాగా 30 కేసులను ఛేదించారు.
- రైళ్లలో నేరాలకు పాల్పడుతున్న మైనర్‌ని అరెస్టు చేసి, జువెనైల్ హోంకు తరలించారు.

తవ్వారు.. వదిలేశారు!

బాల్‌రెడ్డినగర్‌లో డ్రైనేజీల కోసం తవ్విన రోడ్లు

ప్యాచ్‌వర్క్ పనులు చేయని కాంట్రాక్టర్ ● ఇబ్బందులు పడుతున్న ప్రజలు ● ట్రాఫిక్‌కు అంతరాయం



పైప్‌లైన్ ప్యాచ్ వర్క్ గుంతలు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని బాల్‌రెడ్డినగర్ నుంచి పద్మానగర్ ఫేజ్-1కు వెళ్లే రోడ్డులో కొన్ని నెలల క్రితం భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ వేసి ప్యాచ్ పనులను చేయడం మరిచారు. స్థానికుల ఫిర్యాదులతో టెండర్లను దక్కించుకున్న కాంట్రాక్టర్ డ్రైనేజీ పైప్‌లైన్ వేసిన ప్రాంతంలో ప్యాచ్‌వర్క్ పనులు చేసేందుకు గుంతను తవ్వించారు. రోజులు గడుస్తున్నప్పటికీ పనులను మధ్యలోనే వదిలేసి వెళ్లిపోయాడు. ఈ గుంతలను రోడ్డు మధ్యలో కాకుండా ఒక వైపు నుంచే వాహనాలు వెళ్లేలా తవ్వడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. బాల్‌రెడ్డినగర్, వాజపేయినగర్, సంజీవయ్యనగర్, పద్మానగర్ ఫేజ్-2, సుచిత్ర, చెరుకుపల్లి కాలనీ, నవోదయనగర్, ప్రసూననగర్, దత్తాత్రేయనగర్, వివేకానందనగర్, తదితర ప్రాంతాల ప్రజలకు ఐడీపీఎల్ చౌరస్తాకు త్వరగా వెళ్లేందుకు ఈ రోడ్డు ఉపయోగపడుతుంది. పనులను మధ్యలోనే వదిలేయడంతో వాహనదారులు, ప్రజలు ఆ రోడ్డుపై వెళ్లేందుకు ఇబ్బందులకు పడుతున్నారు. ఆ గుంతలను పూడ్చకుంటే అందులో పడి ప్రమాదాలు జరిగే అవకాశముందని స్థానికులు తెలుపుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ప్యాచ్‌వర్క్ త్వరగా పూర్తి చేసేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.



ఒకవైపు నుంచి వెళ్తూ నిలిచిన వాహనాలు

పూర్తి చేయిస్తా..

ఈ విషయంపై కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నర్సింహను వివరణ కోరగా.. సమస్య ఇప్పటివరకు తన దృష్టికి రాలేదని తెలిపారు.

ఇంజనీరింగ్ అధికారులతో అక్కడ పర్యటించి పరిశీలిస్తామన్నారు. తక్షణమే పనులను పూర్తి చేయించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరిస్తామన్నారు.



ప్రజల నుంచి ఫిర్యాదు స్వీకరిస్తున్న డీసీ మల్లారెడ్డి

'ప్రజావాణి'లో ఫిర్యాదులు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో సోమవారం జరిగిన ప్రజావాణిలో సమస్యలను పరిష్కరించాలని పలు ఫిర్యాదులు వచ్చినట్లు ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డిలు తెలిపారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో ఇంజినీరింగ్ విభాగానికి 4, పట్టణ ప్రణాళికా విభాగానికి 3, పారిశుధ్యం 1, విద్యుత్ విభాగానికి 1 దరఖాస్తు, గాజులరామారం సర్కిల్ పరిధిలో ఒక ఇంజినీరింగ్ విభాగానికి ఒక దరఖాస్తు మాత్రమే వచ్చిందన్నారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.



హెచ్ఏఎల్ కాలనీ సిటీ ప్లేస్ ఫంక్షన్‌హాల్ వద్ద పేరుకుపోయిన చెత్త

పేరుకుపోతున్న చెత్త తరలించేదెప్పుడు?

షాపూర్‌నగర్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్, సూరారం డివిజన్‌లలోని పలుకాలనీలు, బస్తీల్లో చెత్త గుట్టలుగా పేరుకుపోయి పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. ఎన్నోసార్లు స్థానికులు అధికారులకు, పారిశుధ్యం కార్మికులకు విన్నవించుకొన్నా నిర్లక్ష్యంగా వహిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. డివిజన్లలోని హెచ్ఏఎల్‌కాలనీ, సంజయ్‌గాంధీనగర్, మార్కండేయనగర్, నెహ్రూనగర్, కళావతినగర్, న్యూషాపూర్‌నగర్, ఆదర్శనగర్ తదితర ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. స్వచ హైదరాబాద్ కోసం అధికారులు, ప్రభుత్వం పనిచేస్తున్నా కిందిస్థాయి సిబ్బంది పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కాలనీల్లో పేరుకుపోతున్న చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని, చెత్తవేసేవారికి జరిమానాలు విధించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



రోడ్డు పనుల ప్రారంభోత్సవంలో కౌన్సిలర్ నవితారెడ్డి

అభివృద్ధి పనులకు కృషి చేస్తాం

దుండిగల్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ 10వ వార్డు లాల్ బహదూర్‌నగర్‌లో రూ. 25 లక్షలు వెచ్చించి నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు కౌన్సిలర్ బొంగునూరి నవితారెడ్డి, వైస్ చైర్మన్ పద్మారావు, మేడ్చల్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్ నవితారెడ్డిలు మాట్లాడుతూ వార్డులో అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ఈ రోడ్డు పనుల శంకుస్థాపనలో కౌన్సిలర్లు శంబీపూర్ కృష్ణ, రామ్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, సాయియాదవ్, స్థానిక కాలనీ వాసులు ఉన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ జగన్

క్యాలెండర్‌ను ఆవిష్కరణ

జీడిమెట్ల, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు ఉన్నతమైన విద్యనందించి విద్యావంతులను దేశానికి అందించాలని జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. కుత్బుల్లాపూర్ మండల పీఆర్‌టీయూఎస్-2025 క్యాలెండర్‌ను జగద్గిరిగుట్ట శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం ఆవరణలో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఎస్.సుభాష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి డి.రాఘవేందర్‌రెడ్డి, వై.రామేశ్వర్‌గౌడ్, సీహెచ్.ఆనంద్‌రెడ్డి, త్రివేణి, హరికిషన్ పాల్గొన్నారు.



శ్రీశైలంగౌడ్‌తో వడ్డెర సంఘం నేతలు

పేదల అభ్యున్నతికి కృషి : కూన

గాజులరామారం, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : అధికారంలో ఉన్నా...లేకపోయినా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తామని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అఖిల భారత వడ్డెర సంఘం సభ్యులు సోమవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ 2006వ సంవత్సరం తన తల్లి కూన మహాలక్ష్మి ట్రస్ట్ పేరు మీద వడ్డెర పేద ప్రజల గృహాల కోసం ఉచిత పట్టాలను పంపిణీ చేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గుంజ శ్రీనివాస్, రమేష్, రమ, సాతాల గోపాల్, చిరంజీవి, శ్రీనివాస్, ఎస్.మురళి, నగేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మికులకు వివరిస్తున్న షీటీమ్ సభ్యులు

జాగ్రత్తలతో సైబర్ నేరాల కట్టడి

దుండిగల్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మహిళలు, చిన్నారులపై జరుగుతున్న లైంగిక వేధింపులు, సైబర్ నేరాలను అరికట్టడానికి జాగ్రత్తలు పాటించాలని మేడ్చల్ షీ టీమ్ ఏఎస్ఐ సాయిలు అన్నారు. సోమవారం సైబరాబాద్ షీటీమ్ ఆధ్వర్యంలో మెగా సైబర్ క్రైమ్ అవేర్‌నెస్ కార్యక్రమంలో భాగంగా బహదూర్‌పల్లి కార్తికేయనగర్‌లో భవన నిర్మాణ కార్మికులకు ఫోన్లలో వచ్చే ఫేక్ కాల్స్ గురించి, ఓటీపీ చెప్పడం వల్ల అకౌంట్‌లో డబ్బులు పోగొట్టుకునే ప్రమాదం గురించి వివరించారు. సామాన్యులను పట్టిపీడిస్తున్న గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను కట్టడి చేయడానికి డయల్ 100 లేదా 1930 నంబర్లకు ఫోన్ చేయాలనిసూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సత్తిబాబు పాల్గొన్నారు.



కబ్జా అవుతున్న ప్రభుత్వ స్థలం

కబ్జాను అరికట్టకపోవడం దారుణం : సీపీఐ

జీడిమెట్ల, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ మండలం, జగద్గిరిగుట్ట రాజీవ్‌గృహకల్పలో షాపింగ్ కాంప్లెక్స్‌కు కేటాయించి స్థలాన్ని బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ వ్యక్తి కబ్జాచేసి నిర్మాణాలు సాగిస్తున్నాడు. ఈ విషయం తెలిసినా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై సీపీఐ నాయకులు ఉమామహేష్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్థలమని తెలిసినా కబ్జాదారుల వద్ద పట్టా ఉందని సాకు చూపిస్తూ అధికారులు స్థలాన్ని కాపాడకపోవడం విచారకరమన్నారు. 348/1లోని ఈ స్థలాన్ని కాపాడాలని స్థానికులు విన్నవించుకుంటున్నా, స్థానిక ఆర్ఐ కబ్జాదారులకు సహకరిస్తూ, ప్రోత్సాహిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే ఈ నిర్మాణాన్ని అరికట్టాలని లేని పక్షంలో కలెక్టర్‌కు, హైడ్రా కమిషనర్ ఫిర్యాదు చేస్తామన్నారు.



గాజులరామారం చౌరస్తాలో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ

చిత్తారమ్మ జాతరకు ఏర్పాట్లు

షాపూర్‌నగర్, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): జనవరి 19న నిర్వహించే గాజులరామారం చిత్తారమ్మదేవి జాతరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. గుడి వద్ద నుంచి షాపూర్‌నగర్‌లోని గాజులరామారం చౌరస్తా వరకు ప్రధాన రహదారికి ఇరువైపుల జాతరను తెలియజేసే పోస్టర్‌లు, ఫ్లెక్సీలు, కామాన్‌లకు పోస్టర్‌లు ఏర్పాటుచేస్తున్నారు. వీటితో స్థానిక ప్రజల్లో జాతర వాతావరణం నెలకొంది. జాతరను ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఈసంవత్సరం జరిగే జాతరకు ప్రత్యేకత ఉందని జాతర ఆవిర్భవించి స్వర్ణోత్సవాలు జరుపుకొంటుందని ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్యగౌడ్ తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.



వసంత విహార్‌లో నూతన జిమ్‌లో ఆడుకుంటున్న బాలుడు

పార్కుల్లో అభివృద్ధి పనులు

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లోని రుక్మిణి ఎస్టేట్, వసంత విహార్, బృందావనం కాలనీ, ఎస్‌సీఎల్ కాలనీల్లోని పార్కులను జీహెచ్ఎంసీ అధికారులు రూ.1 కోటి 50 లక్షలతో అభివృద్ధి చేస్తున్నారు. వసంత విహార్, రుక్మిణి ఎస్టేట్‌ల్లోని పార్కు స్థలాల్లో పిల్లలు ఆడుకునే ఆట వస్తువులు, జిమ్‌ను; బృందావనం కాలనీ, ఎస్‌సీఎల్ కాలనీల్లోని పార్కు స్థలాల చుట్టూ ప్రహరీలు, ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేశారు. కొన్ని పార్కుల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఓపెన్ జిమ్‌ల వద్ద ఫ్లోరింగ్ పనులు చేపట్టాలని ఏఈ అనురాగ్ తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

షాపూర్‌నగర్, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): సూరారం 11కేవి ఫీడర్ మరమ్మతుల కారణంగా మంగళవారం శ్రీరారంనగర్, మా ట్రిక్స్, వెంకట్రామ్‌నగర్, రాజీవ్‌గాంధీనగర్, సాయిబాబనగర్‌లలో విద్యుత్ సరపరాకు అంతరాయం వాటిల్లుతుందని షాపూర్‌నగర్ సబ్‌స్టేషన్ ఏఈ ఈఎస్ఆర్.క్రిష్ణ తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు విద్యుత్ ఉండదని ఆయన తెలిపారు..

నిజాంపేట్

నిజాంపేట్ పరిధిలోని న్యూశ్రీనివాస్‌కాలనీ, ప్రశాంతిహిల్స్‌లోని 11కేవీ ఫీడర్ మరామత్తుల కారణంగా ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని సబ్‌స్టేషన్ ఏఈ తెలిపారు. ప్రజలు సహకరించాలని తెలిపారు.

సర్కిల్ పరిధిలో పెరిగిన నేరాలు

గత యేడాదితో పోలిస్తే కేసుల సంఖ్య అధికం



పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : పేట్‌బషీరాబాద్ పీఎస్ పరిధిలోని కొంపల్లి, దూలపల్లి, గుండ్లపోచంపల్లి, కండ్లకోయ, మైసమ్మగూడ, దేవరయాంజాల్, ఎల్లంపేట, లగూడ, అయోధ్య చౌరస్తాతో పాటు జీడిమెట్ల డివిజన్‌లోని పలు బస్తీలలో చోటు చేసుకుంటున్న నేరాలు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువ కేసులు నమోదయ్యాయి. దారి దోపిడి, కిడ్నాప్‌లు, రోడ్డు ప్రమాదాలు, తాళాలు పగులగొట్టి దొంగతనాలు, లైంగిక దాడి, హత్యలు, సాధారణ దొంగతనాలు, అల్లర్లు , మోసాలు, మత్తు పదార్థాలు, పేకాట, అదృశ్యం, ఆత్మహత్యలు, గాయాలు, తదితరకేసులు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదయ్యాయి.

ప్రతి కేసును నమోదు చేయాల్సిందే..



పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై కేసును నమోదు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి ఫిర్యాదును నమోదు చేయడంతో కేసుల సంఖ్య పెరిగింది. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పెట్రోలింగ్ వ్యవస్థను మెరుగుపరుస్తున్నామని, నూతన సంవత్సరంలో ప్రజలకు మరింత మెరుగైన శాంతి భద్రతలను కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

- విజయవర్ధన్, సీఐ, పేట్‌బషీరాబాద్

2023-2024లో కేసుల వివరాలు

కేసు వివరాలు	2023	2024
1. దారి దోపిడి	05	01
2. తాళాలు పగులగొట్టి దొంగతనాలు	04	05
3. రాత్రి దొంగతనాలు	09	23
4. చిన్న దొంగతనాలు	106	217
5. హత్యలు	05	05
6. అపహరణ	20	15
7. లైంగిక దాడులు	17	23
8. తీవ్ర గాయాలు	07	07
9. చిన్న గాయాలు	58	77
10. నమ్మక ద్రోహం	174	242
11. హత్యాయత్నం	07	03
12. రోడ్డు ప్రమాదాలు	29	29
13. రోడ్డు ప్రమాదాల గాయాలు	75	126
14. మత్తు పదార్థాలు, గేమింగ్	60	140
15. అదృశ్యం	156	165
16. అగ్ని ప్రమాదాలు	07	11
17. కాలిన గాయాలు	02	01
18. ఆత్మహత్యలు	76	105

రోడ్డు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

జీడిమెట్ల, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడలోని పలు ఫేజ్‌లలో కోట్ల రూపాయాల నిధులతో నిర్మిస్తున్న తారురోడ్లను సోమవారం క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీ చేశారు. టీజీఐఐసీలో పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ నాణ్యత లేకుండా రోడ్లు నిర్మించి ఇంజనీరింగ్ అధికారుల అండదండలతో రెచ్చిపోతున్నాడని, చర్యలు తీసుకోవాలని స్థానిక పారిశ్రామికవేత్తలు టీజీఐఐసీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో సోమవారం క్వాలిటీ కంట్రోల్ అధికారులు నిర్మించిన రోడ్ల వద్ద మెటీరియల్ సేకరించి పరిశీలించారు. ఆ తర్వాత క్వాలిటీ కంట్రోల్ అధికారులు ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనున్నారు. కాంట్రాక్టర్ కేవలం ఒక లేయర్ మాత్రమే రోడ్డు నిర్మించి చేతులు దులుపుకుంటున్నాడని, రాత్రివేళ రోడ్లను నిర్మించి నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారని వారు పేర్కొన్నారు. తక్షణమే బిల్లులు నిలిపివేసి చర్యలు తీసుకునే చూడాలని కోరారు.



తారురోడ్డు నుంచి సేకరించిన మెటీరియల్‌ను పరిశీలిస్తున్న అధికారులు



జోనల్ కమిషనర్ అపూర్వచౌహాన్‌కు వినతిపత్రం అందిస్తున్న బీజేపీ నాయకులు

మౌలిక సదుపాయాలు కల్పించాలి

గాజులరామారం, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్టలో మౌలిక వసతులు కల్పించాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జేకే శేఖర్ యాదవ్‌తో కలిసి జోనల్ కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. జగద్గిరిగుట్ట సబ్ -స్టేషన్ నుంచి గుబురుగుట్ట, శ్మశానవాటిక నుంచి వెంకటరామిరెడ్డినగర్ వరకు రింగ్ రోడ్డును ఏర్పాటు చేయాలని, జగద్గిరిగుట్టలో యాదవభవన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్‌గౌడ్,రాజు యాదవ్, జగన్, భిక్షపతి పాల్గొన్నారు.



అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరికబోర్డు

ప్రభుత్వ స్థలానికి హెచ్చరిక బోర్డు

దుండిగల్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : సూరారం గ్రామ పరిధిలోని సర్వే నంబరు 167, 166లో ప్రభుత్వ భూమి ఆక్రమణవిషయమై గతంలో పలుమార్లు బీజేపీ నాయకులు ఆకుల సతీష్ మండల జిల్లా అధికారులకు ఫిర్యాదుచేస్తూ వస్తున్నారు. ఎట్టకేలకు స్పందించిన కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు సోమవారం ఇది ప్రభుత్వ భూమి అని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు సీఎంఆర్ ఇంటర్‌నేషనల్ స్కూల్ ఆధీనంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో రెవెన్యూ అధికారులు సోమవారం ఇది ప్రభుత్వ భూమి, దీన్ని కబ్జా చేస్తే కేసులు నమోదు చేస్తామని బోర్డును ఏర్పాటు చేశారు.

దుండిగల్‌లో

డీ పోచంపల్లిలో బీఆర్ఎస్ కార్యాలయానికి కేటాయించిన స్థలం కన్నా 20 కుంటల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అక్రమ నిర్మాణం చేపట్టిందని, అలాగే బాచుపల్లిలోని వీఎన్ఆర్ కాలేజీ ప్రాంగణంలో 1 ఎకరా 36 కుంటల ప్రభుత్వ భూమి ఆక్రమణపై 2015లో అధికారులకు నోటీసులు ఇచ్చినా ఇప్పటి వరకు ఆ భూములను స్వాధీనం చేసుకోలేదు. ఈ విషయమై ప్రజావాణిలో ఆధారాలతో మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్‌కు సోమవారం బీజేపీ నాయకులు ఆకుల సతీష్ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో బీజేపీ నాయకులు అరుణ్‌రావు, ఈశ్వర్‌రెడ్డి, కుమార్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

నిహార్ డబుల్ ధమాకా



నిహార్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఆలిండియా యూనివర్సిటీ జాతీయ స్విమ్మింగ్ పోటీల్లో హైదరాబాద్ స్విమ్మర్ బి.సాయి నిహార్ రెండు రజత పతకాలు కొల్లగొట్టాడు. చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జరిగిన ఈ పోటీల్లో 200 మీటర్ల మెడ్లేలో సాయి 2 నిమిషాల 11.16 సెకన్లలో రేసును పూర్తి చేసి ద్వితీయ స్థానంలో నిలిచాడు. 200 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో సాయి 2 ని. 12 సె., రేసును ముగించి రెండో స్థానం సాధించాడు. వారం కిందట జరిగిన సౌత్ వెస్ట్ జోన్ యూనివర్సిటీ పోటీల్లో సాయి రెండు రజత, ఒక కాంస్య పతకాన్ని సాధించడం విశేషం.

యువకుడి అదృశ్యం



జాఫర్ హుస్సేన్

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): భోజనానికి వెళ్లిన యువకుడు తిరిగి రాలేదు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం బెంగుళూర్ నుంచి జాఫర్‌హుస్సేన్(28) బతుకు దెరువు కోసం ఇద్దరితో కలిసి దేవరాంజల్ గ్రామంలోని స్టోరేజ్ సిస్టమ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో పని చేయడానికి వచ్చాడు. ఈ నెల 26న భోజనం చేసి రమ్మని షేక్ నవీర్ జాఫర్ హుస్సేన్‌ను పంపించారు. భోజనానికి వెళ్లిన యువకుడు తిరిగి రాలేదు. దీంతో చుట్టుపక్కల, తెలిసిన వారి వద్ద వెతికినా ప్రయోజనం లేదు. దీంతో షేక్ నవీర్ సోమవారం పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అమిత్‌షా బహిరంగ క్షమాపణ చెప్పాలి

షాపూర్‌నగర్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సీపీఐ, సీపీఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీల ఆధ్వర్యంలో అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని, దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని సోమవారం షాపూర్‌నగర్‌లో నిరసన ర్యాలీ నిర్వహించారు. మతోన్మాదుల నుంచి దేశాన్ని రక్షించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పీ.సత్యం, సీపీఐ మండల కార్యదర్శి ఉమామహేష్, కీలుకానీ లక్ష్మణ్‌లు డిమాండ్ చేశారు. నిరసన ర్యాలీ షాపూర్‌నగర్ రైతుబజార్ నుంచి గాజుల రామారం చౌరస్తా వరకు నిర్వహించారు. కార్యక్రమంలో అమిత్‌షా ఖబడ్దార్ భారత రాజ్యాంగాన్ని కాపాడుకొందాం, మతోన్మాదం నశించాలి అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు రావుల స్వాతి, దేవదానం, కరుణాకర్, శ్రీను, తిమ్మప్ప, భాష, సీపీఐ మండల నాయకులు నరసింహరెడ్డి, రాము, చంద్రకాంత్, కనకయ్య, గుర్రప్ప, సుంకిరెడ్డి, శేఖర్‌లు పాల్గొన్నారు.



నిరసన ర్యాలీలో మాట్లాడుతున్న లక్ష్మణ్

నిజాంపేట్‌లో

కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తక్షణమే రాజీనామా చేయాలని సీపీఎం బాచుపల్లి మండల నాయకులు డిమాండ్ చేశారు. దీనిని పురస్కరించుకొని సోమవారం ప్రగతినగర్ మెయిన్ రోడ్డు కమాన్ వద్ద సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసనను చేపట్టారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి వెంకట్రామయ్య, మండల నాయులు చంద్రశేఖర్, బాల వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ అమిత్‌షా చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ నిరసనలో సీపీఎం పార్టీ కార్యకర్తలు జమీల్, సుధాకర్, మహేశ్వర్, చారి, సల్వార్, బాబా, పద్మ, నర్సింహ ఉన్నారు.